


# ANDHRA PRADESH MOST IMPORTANT

## CURRENT AFFAIRS

### SEPTEMBER (04TH SEP - 06TH SEP)

# దేశానికే ఆదర్శంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా

వైఎస్ జగన్ ప్రభుత్వం రైతులపై పైసా భారం పడకుండా వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం అమలు చేస్తోంది. నోటిఫై చేసిన పంటలకు యూనివర్సల్ కవరేజి ద్వారా బీమా రక్షణ కల్పిస్తోంది. రాష్ట్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని మేఘాలయ, ఒడిశా, పుదుచ్చేరి, మహారాష్ట్ర రాష్ట్రాలు కూడా రూపాయి ప్రీమియంకే పంటల బీమా అమలు చేస్తున్నాయి. బాబు హయాంలో 30.85 లక్షల మందికి రూ.3,411.20 కోట్ల పంటల బీమా పరిహారం అందిస్తే.. ఈ నాలుగేళ్లలో వైఎస్ జగన్ ప్రభుత్వం 54.48 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్లు బీమా పరిహారం చెల్లించింది. చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన రూ. 715.84 కోట్ల బకాయిలు కూడా ఈ ప్రభుత్వమే చెల్లించింది.

వైపరీత్యాల వేళ పంట నష్టపోయిన రైతులకు అదే పంట కాలం ముగిసేలోగా పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ) అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే. 22.85 లక్షల రైతులకు రూ.1,976.45 కోట్ల పంట నష్ట పరిహారం (పెట్టుబడి రాయితీ)ని అందించింది. అధిక, అకాల వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీపై సర్టిఫై చేసిన విత్తనాలను ఆర్బీకేల ద్వారా సరఫరా చేస్తోంది.

వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం కింద రూ.లక్ష లోపు పంట రుణం తీసుకొని ఏడాదిలోపు తిరిగి చెల్లించిన రైతులకు పూర్తి స్థాయిలో వడ్డీ రాయితీని రైతుల ఖాతాలోనే జమ చేస్తోంది. చంద్రబాబు హయాంలో 40.60 లక్షల మంది రైతులకు రూ.685 కోట్ల వడ్డీ రాయితీనిస్తే, ఈ నాలుగేళ్లలో ఈ ప్రభుత్వం 73.88 లక్షల రైతులకు రూ.1,834.55 కోట్లు (గత ప్రభుత్వ బకాయిలతో కలిపి ) వడ్డీ రాయితీని అందించింది.

బాబు హయాంలో సగటున 153.95 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడులొస్తే.. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో 165.87 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంటే.. రామోజీ మాత్రం పక్క రాష్ట్రంలో అమలవుతున్న పథకాలతో పోలుస్తూ పొంతన లేని కథనాలు వండి వారుస్తున్నారు.

# ఆర్బీకేల ద్వారా రైతు ముంగిట సేవలు

రైతుకు మొక్కుబడిగా కొంత ఆర్థిక సహాయం అందించి గాలికి వదిలేయకుండా, వైఎస్ జగన్ ప్రభుత్వం రైతుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, ప్రతి అడుగులో వెన్నుదన్నుగా నిలవాలనే సంకల్పంతో గ్రామ సచివాలయ వ్యవస్థకు అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) ఏర్పాటు చేసింది. 10,778 ఆర్బీకేల ద్వారా రైతాంగానికి వ్యవసాయ సాంకేతిక విజ్ఞానం, సర్టిఫై చేసిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రైతుల ముంగిట్లోనే అందిస్తోంది. విత్తనాలు, ఎరువుల సరఫరాలో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది. 2019 నుండి ఇప్పటివరకు 41.46 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను రూ.1,208.60 కోట్ల రాయితీపై 70.87 లక్షల మందికి సరఫరా చేసింది. గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీపై విత్తనాలను ప్రతి ఏటా అందిస్తోంది. నాణ్యమైన ఎరువులను కూడా రైతుల ముంగిట్లోకే అందించడం వల్ల ఒక బస్తాకి రూ.20 నుంచి రూ.30 వరకు హమాలీ, రవాణా ఖర్చును రైతులు ఆదా చేసుకోగలుగుతున్నారు. సన్న, చిన్నకారు రైతులకు పెట్టుబడి ఖర్చు, నిర్వహణ భారం లేకుండా తక్కువ అద్దెకే వారికి కావల్సిన యంత్ర పరికరాలను ప్రభుత్వం సమకూరుస్తోంది. ఇందుకోసం ఆర్బీకేలకు అనుసంధానంగా 10,936 గ్రామాల్లో రూ.1,052.42 కోట్ల విలువైన యంత్ర పరికరాలతో యంత్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది. యంత్ర పరికరాలకు 40 శాతం రాయితీగా రూ.366.25 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అందించింది.

- E Crop Booking:
- First time in the country
- E - kyc
- Quality products – made available to farmers
- Agri labs
- 50,000 samples every year

## దేశంలోనే వినూత్నం“ఈ-క్రాప్” బుకింగ్

దేశంలోనే తొలిసారి ఎలక్ట్రానిక్ క్రాపింగ్ (ఈ – క్రాప్) ద్వారా రైతుల కమతాలలో విత్తిన పంటలను డిజిటల్ పద్ధతిలో నమోదు చేయడాన్ని 2019 రబీలో ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ –క్రాప్‌లో వీఏఏ, వీహెచ్ఏ, వీఆర్ఏతో పాటు సాగు చేసే రైతుల వేలి ముద్రలు (ఈ కేవైసీ) నమోదు చేస్తున్నారు. ఇది పూర్తి కాగానే మొబైల్ ఫోన్లకు డిజిటల్ అక్నాలెడ్జ్‌మెంట్ పంపిస్తున్నారు. పంటల వివరాల జాబితాలను సామాజిక తనిఖీ కోసం ఆర్బీకేల్లో ప్రదర్శిస్తున్నారు. ఈ క్రాప్ ప్రామాణికంగా రైతు సంక్షేమ పథకాలైన వైఎస్సార్ ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు, కనీస మద్దతు ధరకు పంటల ఉత్పత్తుల కొనుగోలు వంటివి

- Foxtail millets – MSP in Ap
- Already for Ragi (finger millets), Jowar – in AP
- In centre – finger millets, jowar, corn, pearl millets

# పీడీఎస్‌లోకి కొర్రలు

- సీఎం జగన్ విజ్ఞప్తితో కొర్రల కొనుగోలుకు అనుమతించిన కేంద్ర ప్రభుత్వం
- ఖరీఫ్‌లో జొన్నలు, రాగులతోపాటు కొత్తగా కొర్రల సేకరణ
- రాగులకు ఇచ్చే మద్దతు ధర క్వింటా రూ.3,846కే కొర్రల సేకరణ
- పీడీఎస్‌లో ఏడాదికి 1.80లక్షల టన్నుల చిరుధాన్యాల వినియోగం
- 750 కొనుగోలు కేంద్రాల్లో చిరుధాన్యాల సేకరణకు ఏర్పాట్లు



**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంతోపాటు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే రైతులు పండించిన చిరుధాన్యాలు (రాగులు, జొన్నలు) ఉత్పత్తులను మద్దతు ధరకు సేకరించి, తిరిగి వాటిని పీడీఎస్‌లోకి తీసుకొచ్చి లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తోంది. తాజాగా కొర్రలను సైతం కొనుగోలు చేసి పీడీఎస్‌లో పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసింది. ఈ ఖరీఫ్‌లో పౌరసరఫరాల సంస్థ ద్వారా 750 కొనుగోలు కేంద్రాల్లో సుమారు 60వేల టన్నులకు పైగా చిరుధాన్యాల సేకరణకు సమాయత్తం అవుతోంది.

**ఫలించిన సీఎం జగన్ ప్రయత్నం**

రాష్ట్రంలోని రైతులను చిరుధాన్యాల సాగువైపు నడిపించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పండించే చిరుధాన్యాలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. గత రబీ సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ రాగులు, జొన్నల సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే కొర్రలకు కూడా మద్దతు ధర ఇవ్వాలంటూ సీఎం వైఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల్లో రాగులు, జొన్నలు, మొక్కజొన్న, సజ్జలకు మాత్రమే మద్దతు ధర ప్రకటిస్తోంది. కానీ, సీఎం జగన్ విజ్ఞప్తితో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఖరీఫ్ సన్నద్ధతపై జాతీయ స్థాయి పౌరసరఫరాల శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో రాగులకు ఇచ్చే మద్దతు ధర క్వింటా రూ.3,846కే కొర్రలు కూడా కొనుగోలు చేసుకునేందుకు అనుమతిచ్చింది. ఇక జొన్నలను క్వింటా మద్దతు ధర రూ.3,225గా నిర్ణయించింది.

**1.80 లక్షల టన్నుల చిరుధాన్యాలు అవసరం**

ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రాగులు, జొన్నల పంపిణీ ప్రారంభించింది. తాజాగా కొర్రలు

- Micro food processing
- 35% subsidy or max 10 lakhs
- Only 6 % interest rate
- 18 above age

10 Lakhs – 1 cr project cost

# సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు చేయూత

- రూ.10 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణం
- 6 శాతమే వడ్డీ.. రాష్ట్రంలో 7,500 యూనిట్ల ఏర్పాటు
- ఆర్థిక సహకారానికి ముందుకొచ్చిన ఎస్‌బీఐ
- ఏపీఎఫ్‌పీఎస్‌తో అవగాహన ఒప్పందం

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి, పారిశ్రామిక అభివృద్ధి సాధించడంతోపాటు అటు రైతులను ఆర్థికంగా నిలదొక్కుకొనేలా చేయడం, ఇటు యువతకు ఉపాధి కల్పించాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంకల్పం. రాష్ట్ర ప్రగతికి తోడ్పడే ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహిస్తోంది. 35 శాతం సబ్సిడీతోపాటు కేవలం 6 శాతం వడ్డీకే రుణాలు లభించేలా ఏర్పాట్లు చేసింది. ఈ యూనిట్లకు రుణాలిచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ముందుకొచ్చింది. ఈమేరకు మంగళవారం సచివాలయంలో ఎస్‌బీఐతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి సమక్షంలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఏపీఎఫ్‌పీఎస్) సీఈవో ఎల్.శ్రీధర్‌రెడ్డి, ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) వి.హేమ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.

**రూ. 10 లక్షల వరకు పూచీకత్తు లేకుండా రుణాలు**

ఈ ప్రాజెక్టు కింద రూ.10లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా 35 శాతం సబ్సిడీపై ఎస్‌బీఐ రుణం మంజూరు చేస్తుంది. రూ.10 లక్షల నుంచి



అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న శ్రీధర్‌రెడ్డి, హేమ, చిత్రంలో చిరంజీవి చౌదరి

రూ.కోటి అంచనా వ్యయంతో పెట్టే యూనిట్లకు మాత్రం పూచీకత్తుతో రుణాలు మంజూరు చేస్తారు. సబ్సిడీ 35 శాతం లేదా గరిష్ఠంగా రూ.10 లక్షలుగా నిర్ణయించారు. తాజా ఒప్పందం ద్వారా కనీసం 7,500 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఆధునికీకరణ, స్థాపనకు చేయూతనివ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. కుల, మత, లింగ భేదాల్లేకుండా 18 ఏళ్లు పైబడిన వారెవరైనా వ్యక్తిగత యూనిట్లు పెట్టుకోవచ్చు. యూనిట్ వ్యయంలో లబ్ధిదారులు 10 శాతం వాటాగా భరిస్తే తొలుత 90 శాతం రుణంగా ఎస్‌బీఐ మంజూరు చేస్తుంది. రుణ ప్రక్రియ పూర్తి కాగానే ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం ప్రభుత్వం సబ్సిడీ జమ చేస్తుంది. 9 శాతం వడ్డీతో మంజూరు చేసే ఈ రుణాలపై అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఏఐఎఫ్) కింద అదనంగా 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుంది. అంటే 6 శాతం వడ్డీకే ఈ రుణాలు లభిస్తాయి. అంతేకాదు యూనిట్ ప్రారంభ దశలో 3 నెలలపాటు మారటోరియం వ్యవధి ఉంటుంది. ఈ ప్రాజెక్టు కింద వ్యక్తిగతంగానే కాకుండా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా కూడా సూక్ష్మ ఆహార శుద్ధి ప్రాజెక్టుల విస్తరణకు చేయూతనివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఒప్పందం ద్వారా అనకాపల్లి బెల్లం, గువ్వలచెరువు పాలకోవా, మాడుగుల హల్వా వంటి సంప్రదాయ ఆహార క్లస్టర్లలోని మైక్రో ప్రాసెసింగ్ యూనిట్లను అత్యాధునిక యంత్రాలతో అప్‌గ్రేడ్ చేయవచ్చు. గతేడాది రూ.8 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటైన 500 యూనిట్లకు 55 శాతం సబ్సిడీపై ఎస్‌బీఐ ఆర్థిక చేయూతనిచ్చింది.

**ఆహారశుద్ధి పరిశ్రమల విస్తరణ మరింత వేగం: చిరంజీవి చౌదరి**

రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమాభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని చిరంజీవి చౌదరి చెప్పారు. ఇటీవలే సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాతో ఒప్పందం చేసుకున్నామని, ఇప్పుడు సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు ఎస్‌బీఐతో కలిసి ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇది రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. సొసైటీ సీఈవో ఎల్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం 500 యూనిట్లకు రుణాలిచ్చిన ఎస్‌బీఐ.. ఇప్పుడు పెద్ద ఎత్తున యూనిట్ల విస్తరణకు ప్రధాన రుణభాగస్వామిగా ఉద్భవించడం శుభపరిణామమన్నారు. పూచీకత్తు లేకుండా రూ.10లక్షల వరకు రుణాలిస్తామని ఎస్‌బీఐ డీజీఎం హేమ చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సహకారంతో ఏర్పాటయ్యే యూనిట్లకు మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డిప్యూటీ సీఈవో ఈ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ' తుంగభద్ర

## తుంగభద్ర జలాలు కలుషితం కాకుండా ఏపీ సర్కారు చర్యలు

**సాక్షి, అమరావతి:** తుంగభద్ర నదీ జలాలను స్వచ్ఛంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఆ నదీ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమలు వ్యర్థ జలాలను శుద్ధి చేశాకే నదిలోకి వదులుతున్నాయి. ఇప్పుడు కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో రోజూ వెలువడే సుమారు 35 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలో కలిపేలా రూ.83.50 కోట్లతో ఎస్టీపీ (సీవరేజ్ సెప్టిక్ ప్లాంట్) నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. యుద్ధప్రాతిపదికన ఎస్టీపీని పూర్తి చేసి రాష్ట్ర పరిధిలో తుంగభద్ర జలాలను స్వచ్ఛంగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది.

**కాలుష్య కాసారంగా మారి..**

కర్ణాటక పరిధిలోని పశ్చిమ కనుమల్లో కుద్రేముఖ్ పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి 1,196 మీటర్ల ఎత్తులో ఒక వైపు తుంగ.. మరోవైపు భద్ర జన్మించాయి. 147 కి.మీ. పొడవున తుంగ, 171 కి.మీ పొడవున భద్ర ప్రయాణించి కూడలి వద్ద రెండు నదులు సంగమిస్తున్నాయి. ఈ రెండు నదులు ఒకటిగా 547 కి.మీ. పొడవున ప్రవహించి తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఆలంపూర్‌కు సమీపంలోని గొందిమల్ల వద్ద కృష్ణా నదిలో కలుస్తున్నాయి. కృష్ణాకు ప్రధాన ఉప నది అయిన తుంగభద్ర పురాణాల్లో స్వచ్ఛతకు పెట్టింది పేరు. అందుకే తుంగే పానే.. గంగే స్నానే (గంగా నదిలో స్నానం చేస్తే.. ఎంత పుణ్యం వస్తుందో తుంగభద్ర నీటిని తాగితే అంతే పుణ్యం వస్తుంది) అనే ఆర్యోక్తి బహుళ ప్రచారంలో ఉంది. కానీ.. గతేడాది నవంబర్‌లో తుంగభద్ర జలాల స్వచ్ఛతపై కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ నదిలోని నీరు కాలుష్య కాసారంగా మారినట్టు తేలింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్ర జలాలను స్వచ్ఛంగా మార్చడానికి చర్యలు చేపట్టింది. ఇదే తరహాలో తుంగభద్ర జలాలను కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని కర్ణాటక సర్కార్‌ను సీపీసీబీ ఇటీవల ఆదేశించింది.




# కొత్తగా 1,500 ఈ-బస్సులు

## కొనుగోలుకు ఆర్టీసీ నిర్ణయం

**సాక్షి, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) మరిన్ని విద్యుత్ బస్సులు (ఈ-బస్సులు) కొనుగోలు దిశగా కార్యాచరణకు సంసిద్ధమవుతోంది. కొత్తగా 1,500 ఈ-బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్డు సర్వీసుల కోసం 100 ఈ-బస్‌లను ఆర్టీసీ ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాలకూ వీటి సేవలను విస్తరించాలని నిర్ణయించింది. అందుకోసం రెండో దశ కింద 1,500 ఈ-బస్‌లను ప్రవేశపెట్టనుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సీఈఎస్ఎల్)తో కలిసి ఆర్టీసీ ఈ బస్సులను తీసుకురానుంది.

- రూ.1,500 కోట్లతో ప్రాజెక్టుకు సంస్థ ఆమోదం
- జిల్లా కేంద్రాల మధ్య ఈ-బస్ సర్వీసులు
- వీటితో పర్యావరణ పరిరక్షణతోపాటు 27% నిర్వహణ వ్యయం తగ్గుదల

**డీజిల్ బస్సుల స్థానంలో ఈ-బస్‌లు..**

సీఈఎస్ఎల్, ఆర్టీసీ సంయుక్తంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్కో బస్సుకు రూ.కోటి చొప్పున రూ.1,500 కోట్ల బడ్జెట్‌తో ప్రాజెక్టును ఆమోదించాయి. డీజిల్ బస్సుల స్థానంలో ఈ-బస్‌లను ప్రవేశపెట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు 27 శాతం నిర్వహణ వ్యయం తగ్గుతుంది. ఇక తొమ్మిది మీటర్ల పొడవుండే ఈ-బస్‌లు అయితే కి.మీ.కు రూ.39.21, అదే 12 మీటర్ల పొడవున్న ఈ-బస్ అయితే కి.మీ.కు రూ.43.49 వ్యయం అవుతుందని అంచనా వేశారు.

**జిల్లా కేంద్రాల మధ్య ఈ-బస్ సర్వీసులు**

రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలతోపాటు ప్రధాన పట్టణాల్లో ఈ-బస్ సేవలను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. అందుకే సమీపంలో ఉన్న జిల్లా కేంద్రాల మధ్య ఈ సర్వీసులను నిర్వహించాలని నిర్ణయించారు. మొదటగా విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు డిపోలకు వాటిని కేటాయించనున్నారు. ఆ డిపో కేంద్రాలు ఉన్న జిల్లా కేంద్రాల నుంచి రానూపోనూ 250 కి.మీ. దూరంలో ఉన్న జిల్లా కేంద్రాలతోపాటు ప్రధాన పట్టణాలకు వీటిని నడుపుతారు. ఎందుకంటే ఈ-బస్‌లకు ఓసారి చార్జింగ్ పెడితే గరిష్టంగా 250 కి.మీ. వరకు ప్రయాణించే అవకాశం ఉంటుంది. అందుకోసం ఆయా డిపోల్లో చార్జింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటుచేస్తారు. ఇక ఆర్టీసీకి వెయ్యి ఈ-బస్‌లను అద్దె విధానంలో అందించేందుకు సీఈఎస్ఎల్ త్వరలో టెండర్ల ప్రక్రియ నిర్వహించనుంది. అనంతరం ఈ ఏడాది చివరి నాటికి వాటిని ఆర్టీసీకి అందజేస్తుంది.

# చిరు వ్యాపారులకు రుణాల్లో భారీగా ఏపీ 'ముద్ర'

- రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా లక్ష్యానికి మించి ముద్ర రుణాలు
- నాలుగేళ్లలో 44.63 లక్షల మందికి రూ. 49,313 కోట్ల రుణం
- ఇందులో మహిళలకే అత్యధికం.. రుణాలతో వ్యాపారాభివృద్ధి
- 2022–23 ఆర్థిక సంవత్సరంలో 135 శాతం మేర రుణాలు
- లక్ష్యానికి మించడంపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అభినందన

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) కింద చిన్న వ్యాపారులకు రుణాల మంజూరులో భారీగా వృద్ధి నమోదైంది. స్వయం ఉపాధి కోసం ముద్ర యోజన కింద ఎటువంటి పూచీ కత్తు లేకుండా రాష్ట్రంలో గత నాలుగేళ్లలోనే 44.63 లక్షల మందికి రూ. 49,313 కోట్ల మేర రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. ఇందులో అత్యధికంగా మహిళలకే మంజూరయ్యాయి. ఇప్పటికే చేస్తున్న వ్యాపారాలను మరింత విస్తరించడానికి లేదా కొత్తగా వ్యాపారం చేసేందుకు ముద్ర రుణాలను మంజూరు చేశారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కోవిడ్ సమయంలో తిరిగి రాష్ట్రానికి వచ్చిన వారికి జీవనోపాధి కల్పించడానికి ముద్ర రుణాలను రాష్ట్ర ప్రభుత్వం విరివిగా ఇప్పించింది. గత మూడేళ్లుగా లక్ష్యానికి మించి చిన్న వ్యాపారాలకు బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయి. 2022–23 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి 135 శాతం మేర ముద్ర రుణాలను మంజూరు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరంలో రూ.12,000 కోట్లు రుణంగా ఇవ్వాలని లక్ష్యం కాగా రూ.16,212 కోట్లను మంజూరు చేశారు. 2021–22 ఆర్థిక సంవత్సరంలో రూ. 10,838 కోట్లు రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమైతే రూ. 11,445 కోట్లు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని మించడం పట్ల ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మహిళల రుణాల రికవరీ బాగుందని, మహిళల రుణాల్లో నిరర్థక ఆస్తులు కూడా చాలా తక్కువగా ఉన్నాయని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు ముద్ర యోజన ద్వారా మహిళలు స్వయం ఉపాధి రంగంలో ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. ముద్ర కింద మూడు రకాల రుణాలను మంజూరు చేస్తున్నారు. శిశు పథకం కింద రూ. 50 వేల వరకు, కిశోర్ పథకం కింద రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు, తరుణ్ పథకం కింద రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు బ్యాంకులు రుణాలను మంజూరు చేస్తున్నాయి.


Pradhan Mantri Mudra Yojna

## టైర్ల ఫిట్ షాపుతో స్వయం ఉపాధి

- రాజమహేంద్రవరానికి చెందిన యోగిత సింహాచలం పీఎంఎంవై కింద పది లక్షల రూపాయల రుణం తీసుకుని పరమేశ్వర బెస్ట్ ఫిట్ టైర్ షాపు ఏర్పాటు చేశారు. తొలుత ఒక్కరితో ప్రారంభమైన ఆ షాపులో తరువాత మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. ప్రస్తుతం కార్లకు టైర్లు ఫిట్ చేస్తున్నామని, త్వరలోనే మరింత విస్తరించడం ద్వారా మరో పది మందికి కూడా ఉపాధి కల్పిస్తామని సింహాచలం పేర్కొన్నారు.

## కర్టెన్ డిజైనర్ యూనిట్


- తిరుపతికి చెందిన సులోచన డిజైనింగ్‌పై ఆసక్తిని వ్యాపారంగా మార్చుకోవాలనే ఆలోచనతో కెనరా బ్యాంక్‌లో తరుణ్ పథకం కింద రుణం కోసం దరఖాస్తు చేసుకుంది. కెనరా బ్యాంకు రూ. 7.5 లక్షల రుణం మంజూరు చేసింది. దీంతో ఆమె కర్టెన్ డిజైనర్ పేరుతో యూనిట్‌ను ప్రారంభించింది. మైక్రో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌లో కర్టెన్ల రూపకల్పనతో పాటు గృహోపకరణాలను తయారు చేయడం ప్రారంభించింది. మరో ఐదుగురికి ఉపాధి కూడా కల్పించారు.



# ఆడబిడ్డల ఆంధ్రా!

## రాష్ట్రంలో పెరుగుతున్న బాలికల నిష్పత్తి

| |
|---|
| 2014-15లో ప్రతి వెయ్యి మంది బాలురకు 921 మంది బాలికలు |
| 2022-23లో ప్రతి వెయ్యి మంది బాలురకు 945 మంది బాలికలు |
| దేశానికి మించి ఏపీలో బాలికల నిష్పత్తి పెరుగుదల |
| కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడి |




సాక్షి, అమరావతి: దేశంలో, రాష్ట్రంలో జననాల్లో బాలికల సంఖ్య పెరుగుతోంది. 2014-15 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే.. దేశంలో ప్రతి వెయ్యి మంది బాలురకు 2022-23లో బాలికల నిష్పత్తి 15కు పెరగ్గా, రాష్ట్రంలో 24కు పెరిగింది. దేశం మొత్తంతోపాటు చాలా రాష్ట్రాల్లో గతంలో కన్నా జననాల్లో బాలికల నిష్పత్తి పెరుగుతోందని, ఇది శుభపరిణామమని కేంద్ర మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అయితే బిహార్‌తో పాటు మిజోరాం, నాగాలాండ్‌లలో గతం కన్నా బాలికల నిష్పత్తి తగ్గడం ఆందోళన కలిగిస్తోందని తెలిపింది. బేటీ బచావో బేటీ పఢావో పథకం ద్వారా బాలికలు, మహిళా సాధికారతకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నట్టు కేంద్ర మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పథకం కింద జనన సమయంలో లింగ నిర్ధారణను గుర్తించే చర్యలను ప్రభుత్వం నిలుపుదల చేసిందని, ఆడపిల్లల జననాల పట్ల అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టిందని తెలిపింది.



### ఆడపిల్లల అభివృద్ధికి ప్రోత్సాహం

ఆడపిల్లల విద్య, పెరుగుదల, అభివృద్ధి, హక్కులకు మద్దతుగా సానుకూల చర్యలను ప్రోత్సహించడానికి అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు చేస్తున్నట్టు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ వెల్లడించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు తగిన మార్గదర్శకాలతో కూడిన కార్యాచరణ క్యాలెండర్ జారీ అయినట్టు తెలిపింది. దానిని జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొంది. లింగ నిష్పత్తి తగ్గకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసినట్టు తెలిపింది.

- smallest sea turtles
- Pacific, Atlantic, Indian Ocean
- IUCN – vulnerable
- WPA – Schedule 1
- CITES – Appendix 1
- Operation Olivia

# 'ఆలివ్‌రిడ్లే'కు ప్రత్యేక రక్షణ




సాక్షి ప్రతినిధి, విజయవాడ: సముద్రంలో చేపల వేటకు వెళ్లే మరబోట్ల ఫ్యాన్ రెక్కలు తగిలి ప్రాణాలు కోల్పోతున్న అరుదైన ఆలివ్‌రిడ్లే తాబేళ్లను కాపాడేందుకు కృష్ణా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇకనుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లే మరబోట్లకు లైసెన్స్‌లు తప్పనిసరి చేసింది. మరబోట్లు, మెకనైజ్డ్ బోట్ల ఫ్యాన్ల రెక్కలు ఆలివ్‌రిడ్లే తాబేళ్లకు తగలకుండా ప్రత్యేక పరికరాలను అమర్చాలని నిర్ణయించింది. కొత్త మరబోట్లకు అనుమతిచ్చే సమయంలోనే ఆలివ్‌రిడ్లే తాబేళ్ల రక్షణకు ప్రత్యేక షరతులు విధించనుంది. ఈ తాబేళ్లకు ముప్పు కలిగిస్తే వన్యప్రాణి చట్టం-1972 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనుంది. తాజా నిర్ణయాలపై సముద్రంలో చేపలవేటకు వెళ్లే మత్స్యకారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించనుంది. ఈ మేరకు కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు

### మన దగ్గర ఎక్కువగానే..

ఆలివ్‌రిడ్లే తాబేళ్లలో ఏడు రకాల జాతులు ఉన్నాయి. వాటిలో జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ఐదు రకాల జాతులు ఉండగా, మన దేశంలో రెండు రకాలు ఉన్నాయి. మన దేశంలో ఒడిశా తీరప్రాంతంలో ఆలివ్‌రిడ్లే తాబేళ్లు ఎక్కువగా ఉంటాయి. ఆ తర్వాత మన రాష్ట్రంలోని కాకినాడ జిల్లా ఉప్పాడ తీరం, హోప్ ఐలాండ్, కోరంగి అభయారణ్యం, కృష్ణాజిల్లా కోడూరు మండలం పాలకాయతిప్ప నుంచి నాగాయలంక మండలం జింకపాలెం వరకు, బాపట్ల జిల్లా సూర్యలంక, నిజాంపట్నం తీర ప్రాంతాల్లో ఆలివ్‌రిడ్లే తాబేళ్లు ఎక్కువగా ఉన్నాయి. ఒక్కో తాబేలు 50 కిలోల వరకు బరువు పెరుగుతుంది. వీటి సంరక్షణకు అటవీశాఖ కూడా ప్రత్యేక చర్యలు చేపడుతోంది.



మరబోటు ఫ్యాన్ రెక్క తగిలి కోడూరు మండలం పాలకాయతిప్ప వద్ద సముద్రం ఒడ్డుకు కొట్టుకొచ్చిన ఆలివ్‌రిడ్లే తాబేలు (ఫైల్)

సముద్రంలోకి వదులుతుంది. ఈ సంవత్సరం కూడా 46,840 గుడ్లను సముద్రంలోకి వదిలింది. 2009 నుంచి ఇప్పటి వరకు కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 5.18లక్షల ఆలివ్‌రిడ్లే

- National Institute of Mountaineering & Adventure Sports
- Diversity, Patriotism, Adventure, Explore, Nature, Environmental protection
- Highest peek in AP
- Har Ghar Tiranga Mission Saahasa Yathra

# సీతమ్మకొండపై హర్ శిఖర్ తిరంగా

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆర్మీ బృందం

సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన సీతమ్మ కొండపై 'హర్ శిఖర్ తిరంగా' కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కొండపై ఆర్మీ బృందం జాతీయ జెండాను విజయవంతంగా ఆవిష్కరించింది. దీంతో సీతమ్మకొండకు జాతీయస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ (నిమాస్) డైరెక్టర్ కల్నల్ రణవీర్‌సింగ్ జమ్వాల్ ఆధ్వర్యంలో 14 మందితో కూడిన ఆర్మీ బృందం సోమవారం మధ్యాహ్నం హుకుంపేట మండలంలోని మారుమూల ఓలుబెడ్డ గ్రామానికి చేరుకుంది. సర్పంచ్ పాంగి బేస ఆధ్వర్యంలో గిరిజనులంతా వారికి పూలమాలలతో స్వాగతం పలికారు. థింసా నృత్యాలతో ఆర్మీ బృందం కూడా సందడి చేసింది. మధ్యాహ్నం 1.30గంటలకు సీతమ్మ కొండపైకి బయలుదేరిన ఆర్మీ బృందం... గంటన్నరలో కొండపైకి చేరుకుని జాతీయ జెండాను ఎగురవేసింది. ఈ సందర్భంగా కల్నల్ రణవీర్‌సింగ్ జమ్వాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎత్తయిన శిఖరంగా గుర్తించిన సీతమ్మ కొండపై జాతీయ జెండాను ఎగురవేయడం సంతోషంగా ఉందన్నారు. తమ యాత్ర, జాతీయ జెండా ఆవిష్కరణకు రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటకశాఖ, స్థానిక గిరిజనులు ఎంతో సహకరించినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు ఒకటో తేదీన హర్ శిఖర్ తిరంగా యాత్రను ప్రారంభించామన్నారు. సీతమ్మ కొండతో కలిపి ఇప్పటి వరకు 22 రాష్ట్రాల్లోని ఎత్తయిన పర్వత శిఖరాల్లో జాతీయ జెండాను విజయవంతంగా ఎగురవేశామన్నారు. మరో 6 రాష్ట్రాల్లో హర్ శిఖర్ తిరంగాను అక్టోబర్ 15వ తేదీకి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎవరెస్ట్ అధిరోహకుడు ఆనంద్‌కుమార్, టూరిజం అడ్వంచర్ స్పోర్ట్స్ ప్రతినిధి కుంతూరు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

సీతమ్మ కొండపై జాతీయ జెండాను ఆవిష్కరించిన బృందం సభ్యులు



# సీతమ్మ కొండపై నేడు 'హర్ శిఖర్ తిరంగా'

- ఏపీలోనే ఎత్తైన పర్వత యాత్ర
- కల్నల్ రణవీర్‌సింగ్ జమ్వాల్ ఆధ్వర్యంలో ఆర్మీ బృందం ట్రెక్కింగ్
- ఎవరెస్ట్ శిఖరం అధిరోహకుడు ఆనంద్‌కుమార్ రాక
- రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం

సాక్షి, పాడేరు: రాష్ట్రంలో అత్యంత ఎత్తైన (1,680 మీటర్లు) సీతమ్మ కొండకు అరుదైన గౌరవం దక్కనుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని సీతమ్మ (అర్మ) కొండపైకి వెళ్లి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించేందుకు సర్వం సిద్ధమైంది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అన్ని రాష్ట్రాల్లోని అత్యున్నత శిఖరాలపై జాతీయ జెండా ఎగురవేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 'హర్ శిఖర్ తిరంగా' మిషన్ పనిచేస్తోంది. పర్వత ప్రాంతాల్లో సాహసయాత్ర చేసి.. జాతీయ జెండా ఎగురవేయడం దీని ప్రధాన ఉద్దేశం. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ (నిమాస్) డైరెక్టర్ కల్నల్ రణవీర్‌సింగ్ జమ్వాల్ నాయకత్వంలో ఈ నెల 4వ తేదీ సోమవారం 15 మందితో కూడిన ఆర్మీ బృందం అర్మ కొండపై యాత్ర చేపట్టి జాతీయ జెండా ఎగురవేయనుంది. ఈ కార్యక్రమానికి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన తెలంగాణకు చెందిన పర్వతారోహకుడు సాధనపల్లి ఆనంద్‌కుమార్ హాజరవుతారు.

**రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో..**

ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత ఎత్తులో ఉన్న సీతమ్మ (అర్మ) కొండపై హర్ శిఖర్ తిరంగా మిషన్ సాహస యాత్రతో పాటు జాతీయ జెండా ఆవిష్కరిస్తుందని ఇండియన్ ఆర్మీ ఏపీ ప్రభుత్వానికి గత నెలలో లేఖ పంపింది. ఇందుకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ జవహర్‌రెడ్డి పోలీస్, రెవెన్యూ, టూరిజం శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ టూరిజం అథారిటీతో పాటు ప్రభుత్వంచే స్థాపించబడిన అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్లైంబింగ్, లాజిస్టిక్స్ సంపూర్ణ మద్దతు ఇస్తోంది. సోమవారం ఉదయం ఈ యాత్ర ప్రారంభమవుతుంది. హుకుంపేటలో ముందుగా పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం తీగలవలస-తడిగిరి పంచాయతీల సరిహద్దు నుంచి కల్నల్ రణవీర్‌సింగ్ జమ్వాల్ నేతృత్వంలోని ఆర్మీ బృందం అర్మ కొండకు సాహస యాత్ర చేపడుతుంది.



ఆంధ్రాలో అత్యంత ఎత్తయిన హుకుంపేట మండలంలోని అర్మ (సీతమ్మ)కొండ

### మిషన్ లక్ష్యమిదీ


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ ఆడ్వెంచర్ స్పోర్ట్స్ అనేది భారత రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయం ప్రతిపత్తి సంస్థ. ఇది హర్ శిఖర్ తిరంగా పేరిట జాతీయ ఐక్యతను ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తోంది. వైవిధ్యాన్ని ప్రదర్శించడం, దేశభక్తిని పెంపొందించడం, సాహసం, అన్వేషణపై ప్రోత్సాహం, ప్రకృతి, పర్యావరణ అవగాహన, ప్రకృతి దృశ్యాలు ప్రపంచ గుర్తింపును ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తోంది.

# జాబిల్లిపై మరోసారి 'విక్రమ్' ల్యాండింగ్

**40 సెం.మీ. పైకి లేచి..**
**40 సెం.మీ. దూరంలో దిగిన ల్యాండర్**

- చంద్రుడిపై లూనార్ నైట్ నేపథ్యంలో స్లీప్ మోడ్‌లోకి ల్యాండర్
- ల్యాండర్, రోవర్ మళ్లీ పనిచేస్తాయో లేదో చెప్పలేమంటున్న సైంటిస్టులు


ఆగస్ట్ 25న ల్యాండర్ చంద్రుడిపై దిగిన చోటు


సెప్టెంబర్ మూడున దిగిన చోటు

**సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా):** చంద్రయాన్–3 మిషన్ ప్రయోగం విజయవంతంగా కొనసాగుతోంది. జాబిల్లి దక్షిణ ధ్రువం ఉపరితలంపై ల్యాండర్ 'విక్రమ్'ను మరోసారి సాఫ్ట్ ల్యాండింగ్ చేశారు. మొదట దిగిన ప్రాంతంలో కాకుండా మరో చోట విక్రమ్ క్షేమంగా దిగినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) 'ఎక్స్'లో వెల్లడించింది. తాము ఇచ్చిన ఆదేశాలకు విక్రమ్ చురుగ్గా స్పందించినట్లు తెలియజేసింది. ల్యాండర్ తొలిసారిగా ఆగస్టు 23న చందమామ ఉపరితలంపై విజయవంతంగా దిగిన సంగతి తెలిసిందే. చంద్రయాన్–3 మిషన్ లక్ష్యంలో భాగంగా ల్యాండర్‌ను తాజాగా మరోచోట దించారు. కమాండ్ ఇచ్చిన తర్వాత ల్యాండర్‌లోని ఇంజిన్లు ఫైర్ అయ్యాయని, తర్వాత ల్యాండర్ 40 సెంటీమీటర్ల మేర పైకి లేచిందని, 30 నుంచి 40 సెంటీమీటర్ల దూరంలో సురక్షితంగా ఉపరితలంపై దిగిందని ఇస్రో స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ మానవ సహిత ప్రయోగాలను నిర్వహించినపుడు వ్యోమగాములను క్షేమంగా తిరిగి భూమిపైకి తీసుకురావడానికి కిక్ స్టార్ట్ వంటిదని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియోను ఇస్రో విడుదల చేసింది.

**నిద్రాణ స్థితిలోకి 'విక్రమ్'**

చందమామపై మరో రెండు మూడు రోజుల్లో లూనార్ నైట్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ల్యాండర్ విక్రమ్‌ను నిద్రాణ స్థితి(స్లీప్ మోడ్)లోకి మార్చినట్లు ఇస్రో ప్రకటించింది. సోమవారం ఉదయం 8 గంటలకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలియజేసింది. ల్యాండర్‌ను స్లీప్ మోడ్‌లో ఉంచడంతో అందులోని పేలోడ్స్ డీయాక్టివ్ అయినట్లు వివరించింది. ల్యాండర్ రిసీవర్స్ మాత్రం చురుగ్గా పని చేస్తున్నట్లు తెలిపింది. చంద్రుడి ఉపరితలంపై సౌరశక్తి తగ్గిపోయి, బ్యాటరీ అయిపోయిన తర్వాత ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్ పూర్తిగా స్లీప్ మోడ్‌లో ఉంటాయని ఇస్రో స్పష్టం చేసింది. చంద్రుడిపై రాత్రి ముగిసిపోయి, తిరిగి పగలు మొదలయ్యాక 22న ల్యాండర్, రోవర్ స్లీప్ మోడ్ నుంచి బయటకు వస్తాయని ఇస్రో అంచనా వేస్తోంది. లూనార్ డే మొదలైన తర్వాత ల్యాండర్, రోవర్ మళ్లీ పనిచేస్తాయా అంటే చెప్పలేమని ఇస్రో సైంటిస్టులు అంటున్నారు. మళ్లీ పని చేస్తే చంద్రయాన్–3 ప్రయోగం కొనసాగుతుంది. లేనిపోతే కథ ముగిసినట్లే.


## విద్యుత్ వినియోగానికి

# పరిమితులు లేవు

**అన్ని వర్గాలకూ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా**

- సరఫరాలో అంతరాయాలుగానీ, లోడ్ షెడ్డింగ్‌గానీ లేదు
- ఈ నెల 5 నుంచి పరిశ్రమలకు పరిమితులు విధించవచ్చని కమిషన్ అనుమతి
- డిమాండ్ తగ్గడంతో ఆ పరిమితులు ఎత్తివేయాలని డిస్కంల నిర్ణయం
- తాజా మార్పును ఏపీఈఆర్సీకి నివేదించనున్న పంపిణీ సంస్థలు

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో పవర్ హాలిడే లేదని, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాపై ఎలాంటి పరిమితులు అమలు చేయడం లేదని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు సోమవారం ప్రకటించాయి. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పరిస్థితి మెరుగుపడినందున పరిశ్రమలకు పరిమితులు ఎత్తివేయాలని నిర్ణయించినట్లు తెలిపాయి. రాష్ట్రంలో ఆదివారం అన్ని రంగాలకు ఎలాంటి కోతలు, పరిమితులు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసినట్లు వివరించాయి. ఆదివారం రాష్ట్రంలో మొత్తం 206.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా సరఫరాలో ఎలాంటి అంతరాయాలుగానీ, లోడ్ షెడ్డింగ్‌గానీ లేదు. సెప్టెంబర్ 1న రాష్ట్రంలో నెలకొన్న గ్రిడ్ డిమాండ్–సరఫరా పరిస్థితులను బట్టి పారిశ్రామిక రంగానికి కొద్దిగా విద్యుత్ సరఫరా తగ్గించి, ప్రాధాన్యతా రంగాలైన గృహ, వ్యవసాయ రంగాలకు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేశాయి. విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు పరిశ్రమలకు కొంతమేరకు సరఫరా తగ్గించి వ్యవసాయ, గృహ వినియోగదారులకు పూర్తిస్థాయిలో సరఫరా చేస్తామని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)కి విద్యుత్ పంపిణీ సంస్థలు అభ్యర్థన పంపించాయి. ఆ అభ్యర్థన మేరకు ఈనెల 5 నుంచి రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి స్వల్పంగా విద్యుత్ పరిమితులు విధించవచ్చని కమిషన్ అనుమతించింది.



**తగ్గిన డిమాండ్‌తో పరిశ్రమలకు ఊరట**

రాష్ట్రంలో ప్రస్తుతం అల్పపీడనం కారణంగా పడుతున్న వర్షాల దృష్ట్యా గ్రిడ్ డిమాండ్ కొంత మేర తగ్గింది. గత రెండు రోజులుగా ఎటువంటి విద్యుత్ కొరత లేదు. విద్యుత్ సౌధలో సోమవారం ట్రాన్స్‌కో సీఎండీ, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఏపీపీసీసీ అధికారులతో రాబోయే రెండు వారాలపాటు విద్యుత్ డిమాండ్, సరఫరా పరిస్థితులపై సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుతం లోడ్ కొద్దిగా తగ్గి సరఫరా పరిస్థితి మెరుగుపడినందువల్ల పారిశ్రామిక వినియోగదారులకు అధికారిక లోడ్ షెడ్డింగ్ విధించే అవసరం కలగదని ఈ సమీక్షలో అభిప్రాయానికి వచ్చారు. దీంతో విద్యుత్ పంపిణీ సంస్థలు పారిశ్రామిక రంగానికి విద్యుత్ వాడకంపై పరిమితి అమలు నిర్ణయాన్ని రద్దు చేసుకున్నాయి. మెరుగుపడిన సరఫరా పరిస్థితి కారణంగా.. కమిషన్ ఇచ్చిన పారిశ్రామిక విద్యుత్ వినియోగంలో పరిమితి–నియంత్రణ ఉత్తర్వులను అమలు చేయడం లేదు. ఈ విషయాన్ని కమిషన్‌కు నివేదించాలని పంపిణీ సంస్థలు నిర్ణయించాయి.

### రోజుకి 40 మిలియన్ యూనిట్లు కొంటున్నాం

వినియోగదారుల సౌకర్యార్థం సెప్టెంబర్ 15 వరకు స్వల్పకాలిక మార్కెట్ నుంచి యూనిట్‌కు రూ.9.10 వెచ్చించి రోజుకి దాదాపు 40 మిలియన్ యూనిట్లు కొంటున్నాం. సరఫరా పరిస్థితి అదుపు తప్పకుండా చూసేందుకు అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది



తలెత్తకుండా గృహ, వ్యవసాయ, వాణిజ్య–పారిశ్రామిక రంగాలకు సరఫరా అంతరాయం లేకుండా చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో ఏవిధమైన లోడ్ షెడ్డింగ్‌గానీ, విద్యుత్ వాడకంలో పరిమితులుగానీ లేవని తెలియజేస్తున్నాం.

– కె.విజయానంద్,
ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి.

ANM app to direct patients about Aarogya Sri

YSR Rural Health Clinics – 10,032

- Giving medical services  to the doorsteps
- First of its kind
- Doctors of PHC will be allotted to it – they visit the households twice a month using (260) mobile medical units

# ఫ్యామిలీ డాక్టర్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్

**ఎన్టీఆర్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని**

**లబ్బీపేట(విజయవాడతూర్పు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని తెలిపారు. విజయవాడలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయకర్త, క్యాన్సర్ ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల ప్రతినిధులతో సమన్వయ సమావేశం సోమవారం జరిగింది. డాక్టర్ మాచర్ల సుహాసిని మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించి సకాలంలో మెరుగైన చికిత్స అందించేలా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో స్క్రీనింగ్ పరీక్షలు చేస్తామని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్‌లో సేవలు అందించే వైద్యులు, సిబ్బందికి క్యాన్సర్ లక్షణాలు గుర్తించడంపై అవగాహన కలిగించడం, ఆరోగ్య శ్రీ రిఫరల్ ఆస్పత్రులకు పంపించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో మూడు ఆరోగ్య శ్రీ క్యాన్సర్ ఆస్పత్రులు ఉండగా, ఒక్కో ఆస్పత్రిలో నెలకు మూడు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. నెలకు తొమ్మిది చోట్ల స్క్రీనింగ్ క్యాంప్‌లు జరుగుతాయని తెలిపారు. అంతిమంగా క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్షమని తెలిపారు. ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ జె.సుమన్, కుటుంబ డాక్టర్ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ మోతీబాబు, డీపీఎంఓ డాక్టర్ నవీన్, డాక్టర్ బాలాజీనాయక్, ఆరోగ్య శ్రీ క్యాన్సర్ ఆస్పత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని**

# First Ocean Deck of the East Coast to come up in Visakhapatnam

**V. Kamalakara Rao**
VISAKHAPATNAM

An Ocean Deck, the first on the East Coast and the second in the country, will be a major tourist attraction in Visakhapatnam soon if all goes well as planned by the Visakhapatnam Metropolitan Region Development Authority (VMRDA). The project envisages attracting more tourists, apart from generating income for the VMRDA and the local vendors.

A feasibility study report with detailed architectural drawings has been submitted by Andhra Pradesh Urban Infrastructure Asset Management Limited (APUIAML), and the VMRDA has plans to set up the Ocean Deck near the YSR Statue Junction at an estimated cost of ₹7.8 crore. At present, only Mumbai has one such tourist facility. However, it is a single-storeyed tourist centre. The VMRDA has proposed the Ocean Deck as a two-storeyed facility.



An artist's impression of Ocean Deck project proposed in Visakhapatnam.

"We have invited tenders for the project," said VMRDA Commissioner A. Mallikarjuna.

Even as the tenders were invited on September 1, a VMRDA official said that the project would need Coastal Regulatory Zone (CRZ) clearances, which would take at least a month or two.

"The CRZ permission will be obtained within the stipulated time if the Tourism Department works seriously on the project. The VMRDA is keen on grounding the project at any cost. Project-wise, it will be the largest in the country," a VMRDA official told *The Hindu*. According to the project report, the Ocean Deck will be constructed on the southeast corner of the VMRDA Park to provide a safe, comfortable and enjoyable experience for the beach visitors.

"The VMRDA Park area has been finalised as it is safe in bad weather conditions. Secondly, there is a rock formation near the coast," the official said.

The Ocean Deck will have an RCC and structural glass floor overhead walkway from the land parcel at the beach into the sea over a stretch of 91 metres. The deck will be designed on the existing rock surface area of the sea with two levels. The lower deck will have a glass chamber, which can be utilised as a restaurant surrounded by a corridor to experience the sea waves splashing. The upper deck will have a facility for public gathering with an open-air restaurant.

# Ancient Ramanuja shrine, rock inscription found in Kadapa district

**A.D. Rangarajan**
KADAPA

An ancient rock inscription dating back to April 16, 1545 CE has been unearthed at Velpucherla village in Muddanur mandal of Kadapa district recently. Also, a shrine for saint Sri Ramanuja, the exponent of Visishtadwaitha philosophy, exists in the same vil- mentioning the date as 'Saka 1468, Visvavasu, Vaisakha su 5', was found lying on the outskirts of the village. The stone records the gift in the form of rice, betel leaves and nuts etc. collected from three villages, namely Velpucherla in Chagalamarri seema, Patlavari Uppaluru and Varadarajula Dudyala in Gandikota seema. The gift was cherla towards burning a perpetual lamp and conducting Paruveta Mahotsavams (mock hunting festival), and was made in the presence of villagers assembled in the Mukha Mandapa of Durgadevi temple at Pushpagiri.

The Ramanuja statue is called by the locals as 'Emberu Swamy', roughly sounding similar to the



The ancient statue of Saint Sri Ramanuja, dating back to the 15th century, installed in





FOLLOW US ON SOCIAL MEDIA

Telegram Whatsapp Instagram Youtube